## అడల్ట్స్ ఓన్లీ

అందరితో మంచి అనిపించుకోవాలి అనే ఆశయంతో అందరికీ అనుగుణంగా ప్రవర్తించే లీలాకృష్ణ మంచి బిజినెస్‌మేన్.

అందమైన భార్య, ఇద్దరు మగపిల్లలు, సుఖంగా సాగే సంసారంలో ఓ పొర పాటు. గూఢమైన అపచారం... ఆ కారణంగా చిన్న తుపాను.

భార్య ముందు దోషిలా నిలబడ్డాడు.

***

మెట్లు దిగి గబగబా స్కూటర్ దగ్గరకు వెడుతుంటే ఎదురుగా లక్ష్మి. కళ్ళల్లో నీళ్ళు.

''ఏమిటి లక్ష్మీ? ఏమైంది?'' అడిగాడు లీలాకృష్ణ.

''మీవల్లే'' ఆమె చెప్పింది ఏమిటో సరిగ్గా అర్థంకా లేదు.

ప్రొద్దున్నే టెన్షన్. ఆఫీసుకు టైమైపోతోంది.

వీధిలో అందరూ మమ్మల్నే చూస్తున్నట్లుగా అనిపిస్తోంది. తల పైకెత్తి చూసాను నేను వెళ్లిపోయేటప్పుడు నాకు వీడ్కోలు చెప్పే నా శ్రీమతి కనిపిస్తుందేమోనని. నా భార్య అక్కడ లేదు.

''చెప్పు లక్ష్మీ ఏమైంది?''

సన్నగా ఏడుపు ధ్వనిస్తున్న స్వరంతో చెప్పింది ''మీవల్ల నాకు నెల తప్పింది'' అని.

నిలబడి ఉండగానే కోమాలోకి వెళ్లిపోతే ఎలా వుంటుందో అలా అయిపోయింది నాకు.

''లక్ష్మీ! నీకేమైనా మతిపోయిందా?'' అడిగాను.

మౌనం ఆమె అమాయకమైన ముఖంలో.

ఇంకాసేపు అక్కడే వుంటే? ఈలోగా నా భార్య రావచ్చు. వీధిలో ఎవరైనా వినవచ్చు.

''నువ్వు పైకి వెళ్లు. సాయంత్రం మాట్లాడుకుందాం'' అని బండి స్టార్ట్‌చేసి వెళ్లిపోతూ వెనక్కి తిరిగి నా ఫ్లాట్ వైపు చూసాను.

రహస్యంగా మమ్మల్ని గమనించిన శ్రీమతి, గోడ ప్రక్కనే నిలబడి మెట్లెక్కుతున్న లక్ష్మిని చూస్తోంది.

గుండె వేగంగా కొట్టుకుంది.

మధ్యాహ్నం... నేను భయం భయంగా ఇంటికి వచ్చాను. లక్కీగా నా భార్య లేదు. పెళ్లి బట్టలు కొనడానికి నా చెల్లెలు, నా భార్యా కలసి వెళ్లారుట.

భోజనం చేసి కాస్త రెస్ట్‌గా మంచంమీద వాలి టీవీలో ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ చూస్తున్నాను.

అడుగుల చప్పుడు. నేను ఏ స్థితిలోవున్నా గుర్తించగలిగే మువ్వల పట్టాల ధ్వని. అపుడు లక్ష్మియే వస్తోంది.

గబగబా మంచం మీదనుండి లేచాను.

లక్ష్మికి ఎదురుగా వెళ్ళి, మేడమీదనుండి కిందకి పరిశీలనగా చూసాను. నా శ్రీమతి జాడ దరిదాపుల్లో లేదు.


''లక్ష్మీ! తొందరగా చెప్పు. అసలేం జరిగింది? నీకు గర్భం అని ఎవరు చెప్పారు?''

ప్రతినెలా అయ్యే టైముకి పీరియడ్స్ రాలేదని, ఆర్‌ఎమ్‌పి డాక్టర్ దగ్గరకు వెళితే వాడు కడుపని చెప్పాడట ఏ టెస్టులు చేయకుండానే. అంతే కాకుండా ఎవరితోనైనా సంబంధం ఉందా అని కూడా అడిగాడట.

పిచ్చిపిల్ల! వాడేదో చెప్పి ఈ అమ్మాయిని భయపెట్టడం ఏమిటో? నావల్లనే కడుపు వచ్చిందని ఈ పిల్ల ఏడవడం, నాకు తల తిరిగినట్లనిపించింది.

విషయం నా భార్యకు తెలియపరచవద్దని లక్ష్మి దగ్గర ప్రామిస్ తీసుకున్నాను.

## ఈ పొరపాటుకు శిక్షేది?



నేను డాక్టర్ దగ్గరకు వచ్చి విషయం తెలుసుకుంటాను. కంగారు పడవద్దని ఆమెకు నచ్చచెప్పాను.

నా భార్య వచ్చేలోపు నేను ఆఫీసుకు వెళ్లిపోయాను.

రాత్రి పదిగంటలవుతుండగా ఇంటికి వచ్చాను. ఇంటి దగ్గర జరగవలసిన డ్యామేజీ ఏదో నాకు తెలియకుండానే జరిగిపోయినట్లుంది. యుద్ధానికి సిద్ధంగా వున్నట్లుంది అక్కడి వాతావరణం.

ఇంక నా బ్రతుకు బజారున పడేయ్యడానికి పెద్ద మనుషులు ఎవరూ రాలేదనుకుంటా. ఓ మూలగా కూర్చుని ఏడుస్తున్న నా భార్య, ఆమెను ఓదారుస్తున్న నా చెల్లి, దోషిగా నేను.

ఒకే ఒక ప్రశ్న అడిగింది నా భార్య.

''ప్రొద్దునే మీరు స్కూటర్ తీస్తున్నప్పుడు లక్ష్మి మీతో ఏం మాట్లాడింది?'' అని.

చెప్పాను. లక్ష్మి చెప్పిందే చెప్పాను.

అప్పుడు చెప్పింది నా భార్య ''మీ ముఖంలో కంగారు చూసి జరగకూడనిది ఏదో జరిగి వుంటుందని ఊహించి ఆ అమ్మాయిని నిలదీస్తే మీ రాసలీలలు అన్నీ బయటపడ్డాయి'' అని.

''ఇక మీ దారి మీరు చూసుకోండి'' అని ఏడుస్తున్న నా భార్యను ఎలా ఓదార్చాలో తెలియలేదు.

లక్ష్మి గర్భం నావల్ల కాదని నాకు స్పష్టంగా తెలుసు.

ఆ విషయంలో నేను నిర్దోషినే. కానీ ఒక పొరపాటు...చాలా రోజులుగా జరిగింది మామధ్య. ఆ విషయం నా భార్యకు విశదీకరించి ఎలా చెప్పగలను?

***

ఉదయం ఆరుగంటలకల్లా నా శ్రీమతి స్నానం, పూజ

ముగించుకుని పిల్లల్ని రెడీచేసి వాళ్లకు క్యారేజీలు, పుస్తకాలు సర్ది ఓ ఫర్లాంగు దూరంలో స్కూల్ బస్ ఎక్కించి రావడంతో ఆమె దినచర్య ప్రారంభం అయ్యేది.

పిల్లల్ని పంపించి వచ్చిన తరువాత ఓ అరగంట నన్ను నిద్ర లేపడం, నా స్నానం, టిఫిన్, నేను వెళ్లిపోయేటప్పుడు సందు తిరిగేవరకూ నన్ను చూస్తుండేది.

వంట పని, బట్టల పని. కాస్త ఖాళీగా వుంటే టీవీ మాత్రం చూసేదికాదు. వార పత్రికలు చదవడం, సాయంత్రం పిల్లలకు హోంవర్క్ చేయించడం.

ఇన్ని పనులు చేస్తున్న కూతురు ఎక్కడ కందిపోతుందోనని మా అత్తగారు ఓ పనిమనిషిని ప్రవేశపెట్టారు.

అమాయకత్వం నిండిన కళ్లతో, నల్లగా వున్నా కాస్త అందంగానే వుండే లక్ష్మి మా ఇంట్లో పనిమనిషిగా వచ్చింది.

చాలారోజులవరకు ఆ పిల్లను నేను పట్టించుకోలేదు. ఆరోజు ఉదయం కాస్త ముందుగా నిద్ర లేచినట్లున్నాను. నా భార్య అలికిడిలేదు.

రెండుసార్లు పిలిచాను కళ్లు తెరువకుండానే. అడుగుల చప్పుడు వినిపించింది. నా భార్య మువ్వల పట్టీల శబ్దం.

రాత్రి పార్టీలో కాస్త ఎక్కువగా త్రాగడం వల్ల తలంతా పట్టేసినట్లు, వళ్లంతా నొప్పులు, కాళ్ళు లాగేస్తున్నాయి. నడుంమీద పెద్ద బండరాయి పెట్టినట్లుగా వుంది.

ఆ బాధ అనుభవిస్తూ కళ్ళు తెరువకుండానే అన్నాను ''కాస్త ఒళ్ళు పట్టవే. నడుం పట్టేసినట్లుగా వుంది'' అని.

సుతారంగా కాళ్ళు నొక్కడం తెలుస్తోంది. కాస్త రిలీఫ్‌గా అన్పించింది. నడుం నొక్కమని బోర్లా పడుకున్నాను.

చక్కగా మసాజ్ చేస్తోంది.

కాస్త నొప్పులు తగ్గినట్లనిపించి మౌనంగా వున్న నా శ్రీమతిని మీదకు లాక్కుని ముద్దులతో ముంచేసాను అలవాటుగా.

**దొగ్గా సాయిచంద్రశేఖర్**

కళ్ళు తెరిచి చూసేసరికి కువకువలాడుతున్న పిట్టలా నామీద పడుకుని వుంది నా భార్యకాదు, లక్ష్మి.

అమాయకత్వంతో నన్ను చూస్తూ నామీద అలా వుండిపోయిన లక్ష్మిని నా బాహువుల నుండి తప్పించి కంగారుగా లేచాను.

అప్పటివరకూ సరిగ్గా గమనించలేదుగానీ లక్ష్మి చాలా అందమైనదే. నల్లగా వున్నా అమాయకత్వం నిండిన ఆ కళ్ళు ఆ ముఖానికి ఎంతో అందాన్నిచ్చాయి. ఆమె చిరునవ్వు.

అది మొదలు నేను లక్ష్మి స్పర్శకి అలవాటు పడినట్లుగా రోజూ ఉదయాన్నే కాళ్ళు నొక్కించుకోవడం, వళ్ళు పట్టించుకోవడం.

## A జోక్స్

### ప్రేమ

''నేను గీతని ప్రేమిస్తున్నాను''

''అలాగా! మరామధ్య శ్వేతతో పార్క్‌లో కన్పించావేంటి?''

''ఆమె ఇప్పుడు గర్భవతి. గర్భవతిని ప్రేమించటం బావుండదు కదా! అందుకే ఇప్పుడు గీతని ప్రేమిస్తున్నాను''

### ఎంక్వయిరీ

''ఏయ్! ఎలా జరిగింది నీ శోభనం?'' సరళని అడిగింది సమీర.

''రాత్రంతా ఆయన నన్ను నిద్రపోనివ్వలేదు''

''అంతటి రసికుడా?''

''కాదు, ఉత్త అనుమానం పీనుగ. 'ఇంతకు ముందు నువ్వు ఎవరినైనా ప్రేమించావా?' అంటూ రాత్రంతా ఒకటే సతాయింపు'' బాధగా అసలు సంగతి చెప్పింది సరళ.

-నభోమణి (హైదరాబాద్)

### కలలు

''డాక్టర్‌గారు! రాత్రి పూట నాకు ఎక్కువగా శృంగారకలలు వస్తుంటాయి, ఏం చేయమంటారు?'' అడిగాడు పేషెంట్.

''హాయిగా చూసి ఆనందించు, నో ప్రాబ్లెం'' తాపీగా చెప్పాడా డాక్టర్.

-ఎల్.పి. చంద్ర (ధర్మవరం)

★★★

## మనస్తత్వానికి ప్రతీకలు... రంగులు

రంగుల స్వభావం మనిషిపై చాలా ప్రభావాన్ని చూపుతుంది. ధరించే దుస్తుల రంగుని బట్టి వారి మనస్తత్వం తెలుసుకోవడం తేలికే. రంగులలో దాగివున్న వ్యక్తిత్వ లక్షణాలను పరిశీలిద్దాం.



**తెలుపు:** నిష్కల్మషానికి గుర్తు. మల్లెపువ్వులా, పాలలాంటి తెలుపును డాక్టర్లు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు ధరిస్తారు. తెల్లని బట్టలు వేసవికాలంలో చాలా హాయిని, మనసుకు సంతోషాన్ని, శరీరానికి చలువనిస్తాయి.

**నీలం:** నీలం దుస్తులు ధరించినవారు సున్నిత మనస్కులు. శాంతిభద్రతలతో సంతోషంగా జీవించడాన్ని కోరుకుంటారు. ప్రతికూల పరిస్థితులలో నిబ్బరంగా వుండటానికి ప్రయత్నిస్తారు. బయటకు కాస్త కఠినంగా కనిపించినా స్వభావరీత్యా మర్యాదస్తులు, నమ్మకస్తులయి ఉంటారు. ఇతరుల గుర్తింపు కోసం తొందరపడరు.

**పసుపు:** జీవితంపై ఆశావహ దృక్పథం కలిగిన వారు. ఏ విషయంలోనైనా మంచిని చూస్తూ, సమస్య ఎదురయినా నవ్వుతూ ఉంటారు. వీరికి 'గాసిప్స్' అంటే ఇష్టం. ఎదుటికి సంతోషంగా కనిపించాలనుకుంటారు. ఎవరైనా అమర్యాదగా ప్రవర్తిస్తే మాత్రం అకాల భైరవుడవుతారు.

**ఎరుపు:** ఈ రంగు ఉత్సాహం, ఉద్వేగాన్ని కనబరుస్తాయి. వీరికి తమపై ప్రేమ ఎక్కువగా ఉంటుంది. ఎప్పుడూ గెలుపును కోరుకుంటారు. ఆహారం, పని, సెక్స్..అన్నిటా సరైనరీతిలో స్పందిస్తారు. వీరికి అధికారమన్నా, ఇతరులను 'లీడ్' చేయడమన్నా ఇష్టపడతారు. విమర్శ అంటే వీరికి గిట్టదు. ఎదుటివారి తప్పులకు స్పందిస్తారు.

**ఆకుపచ్చ:** అన్ని విషయాల్లో సమతూకంగా వ్యవహరిస్తారు. స్నేహంగా, మర్యాదగా ఇతరులను ఆకట్టుకునేలా వుంటారు. వాదనకు దిగి తర్వాత ఒక కొలికికి రాలేరు. నీతి నియమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇతరులను హేళన చేయరు. ఆరోపణలు చేయరు. గౌరవం, నమ్మకం, సహనం, స్థిరత్వం వంటి లక్షణాలుంటాయి.

**నారింజ:** వీరు చూడగానే ఆకట్టుకుంటారు. నవ్వుతూ, నవ్విస్తూ ఉల్లాసంగా ఉంటారు. వీరి భోళావ్యక్తిత్వం ఇతరులను ఆకట్టుకుంటుంది. ఏ అంశంలోనైనా ఆశను నింపుకొని, తమకు తోచినది చేస్తారు. బరువు-బాధ్యతలకు భయపడరు. అకస్మాత్తుగా ఏదైనా జరిగితే ఆందోళన చెందుతారు.

**ఊదా:** ఈ రంగు బట్టలు ధరించినవారు సరసులై ఉంటారు. వీరికి తగని ఇష్టం ఉంటుంది. వీరికి పూర్తిగా వ్యక్తిత్వం వికసించలేదనిపిస్తోంది. వీరు వాస్తవాన్ని ఎదుర్కొనడానికి ఇష్టపడరు. బాధ్యతలకు బెదిరిపోతారు. ఆత్మస్తుతి ఎక్కువ. వీరికి ఎక్కువ స్నేహితులుంటారు.

**నలుపు:** ఇది శుభప్రదం కాదని చాలామంది అనుకొంటారు. కొందరికి ఇష్టమయిన రంగు. ముదురురంగు కావడం వల్ల కఠినంగా వ్యవహరిస్తారు. ఈ బట్టలు ధరించినవారు ఏ పని మీదా ఇష్టాన్ని చూపరు. అంటీ అంటనట్లుగా ఉంటారు. నలుపు రంగు ఇష్టపడేవాళ్ళు నూటికి యాభైశాతం మంది ఉంటారని అంచనా.

**-పర్లబుక్కల చంద్రశేఖర్**

మా ఇద్దరి సంబంధం కేవలం ముద్దులవరకే పరిమితంగా వుండేది.

కొన్ని రోజులు గడిచిన తరువాత మాకు ప్రైవసీ కరువైంది. ఇంటినిండా చుట్టాలు. నా చెల్లెలి పెళ్లి చూపులు మా ఇంటి దగ్గరే ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న నా చెల్లెలు పెళ్ళయ్యేంతవరకూ నా దగ్గరే వుండడానికి ఈ ఊరు వచ్చింది.

పెళ్లి చూపులు మొదలు తాంబూలాల వరకూ ఈ తతంగం జరగడానికి రెండునెలలపైనే పట్టింది. లక్ష్మిని నేను తాకి రెండునెలలుపైగా అయింది.

ఈ నింద నామీద పడింది.

నా భార్యను ఓదార్చడానికి నా దగ్గర సరైన సమాధానం లేదు.

ముందు లక్ష్మి సమస్య పరిష్కరించడానికి నా చెల్లాయిని ఆశ్రయించాను. చిన్న పిల్లే అయినా పెద్ద మనసుతో నాకు సహాయం చేయడానికి ఒప్పుకుంది.

''మీరు నమ్మినా నమ్మకపోయినా లక్ష్మికి గర్భం అంటూ వస్తే అది నావలన కాదు. ఏదో జరిగి వుంటుంది. అదేంటో మనకు తెలియదు.''

కానీ లక్ష్మికి నిజంగా నెల తప్పి వుంటే? ఈ నేరం నామీదకే వచ్చేలా వుంది.

పెళ్లికాని పిల్ల జీవితం...! ముందు జాగ్రత్త చర్యగా ఇద్దరికీ శ్రేయస్కరం. అబార్షన్ తప్పదు అన్నాను. రానుగాక రానని మొండికేసింది.

మా సంసారంలో తుపాను ఉధృతం తగ్గేదెప్పుడో తెలియడంలేదు. లక్ష్మివల్ల నేను ఎంత ఆనందం పొందానో ఇప్పుడు దానికి పదింతలు బాధ అనుభవిస్తున్నాను.

కొద్దిరోజుల్లో నా చెల్లాయి పెళ్లి. శ్రీమతి ఎడమొఖం, పెడమొగం. నాతో మాట్లాడి చాలా రోజులైంది.

నా భార్యను నమ్మించగలిగితేగానీ నా సంసారం నిలబడదు. చాలాసేపు ఆలోచించి ఓ చిన్న మెలిక బయటకు తీయగలిగాను.

చెల్లాయిని పిలిచాను.

''ముందుగా లక్ష్మిని ఒక ప్రశ్న అడుగు. 'మా అన్నయ్య నిన్ను ముట్టుకుని ఎన్నాళ్ళయింది?' అని. ఆమె అమాయకత్వం నిజమైతే, నిజంగా నేను ఆమెను తాకి రెండునెలలుపైగా అయింది. అదే చెబుతుంది. 'పిరియడ్స్ రావడం ఎప్పుడు ఆగిపోయింది?' అని రెండవ ప్రశ్న. అంతే ఆమె చెప్పే సమాధానంతో చిక్కుముడి విడిపోవచ్చు.''

లక్ష్మి చెప్పిన సమాధానం తిరిగి నా సంసారాన్ని నిలబెట్టింది.

నేను ఆమెను తాకి మూడునెలలు అయిందిట. ఆమెకు ఈనెల పిరియడ్స్ రాలేదుట.

ఈ సమాధానం విన్న చెల్లాయి, నా భార్య ముందు నన్ను నిర్దోషిగా నిలబెట్టగలిగింది.

కానీ! నా భార్యలో మాత్రం నామీద ఏదో అనుమానం ఇప్పటికీ కంటిన్యూ అవుతోంది.

ఆ తరువాత లక్ష్మి నిజంగా గర్భవతి అయ్యిందో లేదో, అలా ఎందుకు చెప్పిందో తెలుసుకోవడానికి ఆమె మా ఇంట్లోలేదు. పని మానేసింది.

ఓ సంవత్సరం తరువాత లక్ష్మి పెళ్లి జరిగిపోయిందిట. శుభలేఖ వచ్చిన చాలారోజులకు నాకు చెప్పింది శ్రీమతి.

పెళ్లి అయిన ఆరునెలలకు లక్ష్మి మా ఇంటికి వచ్చింది ఐదవ నెల గర్భం నడుస్తుండగా.

అప్పటికి మా సంసారం చక్కబడినందువల్ల కాస్త చొరవగా నా భార్య చూస్తుండగానే లక్ష్మిని పక్కకు తీసుకువెళ్లి అడిగాను.

'ఆరోజు అలా ఎందుకు చెప్పావ్?' అని.

ఆమె చెప్పిన సమాధానం...

రోజూ నాతో రాత్రుళ్ళు గడిపినట్లు, నాద్వారా పిల్లలు పుట్టినట్లు, ఆమెను నేను రెండవ భార్యగా చేసుకున్నట్లు, స్కూటర్‌మీద పిల్లలతో షికార్లు చేస్తున్నట్లు కలలు కనేదట.

పిల్లలు పుట్టాలని, నన్ను పెళ్లి చేసుకోవాలని, ఈ అంట్లు తోమే పనికి స్వస్తి చెప్పాలని ఆమెలో బలమైన కోరి కలట.

నామీద ప్రేమ శాశ్వతం చేసుకుని నాకు రెండవ భార్యగా అక్కడే వుండిపోతానని అనుకునేదట.

''పోనీ అలా అనుకుంటే నాతో చెప్పాలిగా! మరి నా భార్యకు ఎందుకు గర్భం అని కంప్లయింట్ చేశావ్?'' అడిగాను.

నా ప్రశ్నకు ఆమె చెప్పే సమాధానాలు నా భార్య వింటుందని తెలుసు. అయినా నేను భయపడలేదు.

''ఓసారి అమ్మగారు మీ చెల్లెలితో అంటుంటే విన్నాను. 'మీ అన్నయ్యతో పడలేకపోతున్నాను. ఆడపిల్లలు లేకుండానే ఆపరేషన్ చేయించుకున్నావ్ అని దెప్పి పొడుస్తారు. మీ అన్నయ్యకు ఆడపిల్లలంటే చాలా ఇష్టం. పుట్టబోయేది ముందు ఆడపిల్లే అని పాపం పేరు కూడా సెలెక్ట్ చేసుకున్నారు. పోనీ ఏ పిల్లనైనా చూసి ఆడపిల్ల కంటుందేమో అడుగుదాం అని.''

నా భార్య సరదాగా నా చెల్లెలుతో అన్న మాటలు విన్న లక్ష్మి నాకు ఆడపిల్లను కని ఇవ్వడానికి సిద్ధపడి అలా చెప్పిందిట.

ఆ పిల్ల అమాయకత్వానికి నేను సిగ్గుపడ్డాను. తెలియని వయసులో లక్ష్మి, తెలిసిన వయసులో నేను చేసిన తప్పులకి, నా భార్య అన్న మాటలకు లక్ష్మి బలి అయిపోయేది. నా పరువూ పోయేది. అదృష్టం బావుండి కాపాడుకోగలిగాను.

లక్ష్మికి చీర, పూలు పళ్ళు పెట్టి దీవించి పంపించేశాము. అప్పటినుండి నేను ఏ స్త్రీలవంక కన్నెత్తి చూడలేదు.

చూసినా చెల్లిగానో, తల్లిగానో ఊహించుకోవడం శ్రేయస్కరంగా, మనశ్శాంతిగా వుండేది.

★


## 8, అక్టోబరు, 1971

అతి భయంకరమైన అగ్నికాండ చరిత్రపుటల కెక్కింది.

300 మంది చనిపోయారు. 70వేల ఇళ్లు స్వాహా అయ్యాయి.

లక్ష మంది నిర్వాసితులయ్యారు. నగరమంతా కాలిపోయిన నరకంగా మారింది. ఎక్కడంటారా?

# అక్కడ అగ్నివర్షం కురిసింది!



అది చికాగో నగరం!

ఇది లాల్‌టేన్ వల్ల జరిగిందన్నారు.

మిసెస్ ఓలీరీ మహిళ ఇంట్లోని చావడిలో ఆవుంది. అది లాంతరును తన్నేసింది. వెలిగేదీపం గడ్డి మీద పడిపోయింది. ఎండుగడ్డి భగ్గుమంది. ఓలీరీ యిల్లు, ఆ తర్వాతి యిల్లూ అన్నీ భస్మీపటలమయ్యాయి. కానీ యిది అబద్ధమన్నారు- ప్రత్యక్షంగా చూసినవారు. ఆకాశం నుండి అగ్ని వర్షం కురిసిందన్నారు. అగ్ని వర్షం కాదు- అగ్ని తుపాను అన్నారు. ఇది ఎలా జరిగింది?

శాస్త్రజ్ఞుల్ని పంపారు. పరిశోధించమన్నారు. అన్నీ అయ్యాక వారిచ్చిన వివరాలివి-

8, అక్టోబరు, 1971న ధూమకేతువొకటి భూమి దగ్గరగా వచ్చిందట! చికాగోకు మరీ దగ్గరగా వచ్చింది. తోకవైపు నిప్పుల వర్షం చిమ్మింది. చికాగో మీద అగ్ని వర్షం కురిసింది. ఇక్కడే కాదు, ప్రపంచంలో రికార్డుస్థాయిలో జరిగిన భయంకర అగ్నికాండలన్నిటికీ భూమికాదు, ఆకాశమే కారణమన్నారు.

**-డా. సి.వి.కొండయ్య**